TELTEL/2016/68867 తెలంగాణ శాసనసభ TELANGANA SHASANA SABHA తెలుగు దినపత్రిక



# ఏబిసిడి ఎస్సీ వర్గీకరణ సాధనకై ఫిబ్రవరి 7వ తేదీన లక్షలాదిగా తరలిరండి

-లక్ష డబ్బులు, వెయ్యి గొంతులతో ప్రజలు తరలిరావాలి.

-ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి కురుమేటి వెంకటరమణ



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 10**
భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన 15 సంవత్సరాలకే ఈ దేశంలో జస్టిస్ లోకూర్ కమిషన్ సుప్రీంకోర్టు చట్టం చేసిందని దాన్ని కూడా మాలలు అమలు కాకుండా అడ్డుకున్నారని ఎమ్మార్పీఎస్ జిల్లాప్రచార కార్యదర్శి కురుమేటి వెంకటరమణ ఆవేదన వ్యక్తం చేశారు. తర్వాత వచ్చిన ఉషా మేర కమిషన్ కూడా తప్పు పట్టి, సుప్రీంకోర్టులో ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ కేసును అన్యాయంగా కొట్టివేతకు గురి చేశారని గుర్తు చేశారు.కేవలం ఒకే ఒక్క మాల ఉప కులం అభివృద్ధి చెందాలని, మిగతా 58 ఉపకులాలు అభివృద్ధికి దూరంగా ఉండాలని నేటికి కుట్రలు కుతంత్రాలు చేస్తున్న వీరి ఆగడాలకు అడ్డుకట్ట వేయాలంటే హైదరాబాద్ రాజ్యాన్ని చుట్టుముట్టాలని లక్ష డప్పులతో వెయ్యి గొంతుల జన సమీకరణ చేసి పోరాడితేనే వర్గీకరణ సాధ్యమవుతుందని తెలియజేశారు. వర్గీకరణ ద్వారా భవిష్యత్తులో మాదిగ, ఉపకులాల నిరుద్యోగులు, విద్యార్థులు, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, ప్రమోషన్లు లేక ఇబ్బంది పడుతున్న వారి జీవితాలు బాగుపడతాయని, వారందరికీ సమ న్యాయం జరుగుతుందని, వెంకటరమణ చెప్పారు.

# వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు’



**తుర్కయంజాల్, జనవరి 10(శాసన సభ ):**
తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని పలు ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి వేడుకలు వైభవంగా సాగాయి. ఆలయాలకు ఉదయం నుంచి భక్తులు పోటెత్తారు. తొర్రూరులోని రంగనాయకస్వామి వారిని రైతుబంధు సమితి రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరిపై స్వామివారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

# ప్రజా సేవకుని కి.. సమస్యలు వెల్లువ

-మాల్ గ్రామపంచాయతీలో వాటర్ ట్యాంక్ లీక్

-వాటర్ ట్యాంక్ మరమ్మతులకు 5 వేలు ఆర్థిక సాయం

-కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్



**యాచారం శాసనసభ న్యూస్ జనవరి 10):.** యాచారం మండల పరిధిలో మాల్ గ్రామపంచాయతీ వార్డులో వాటర్ ట్యాంకు లీక్ కావడంతో గ్రామ ప్రజలు చెల్లి దేవేందర్, బెల్లి ఇంద్రమ్మ ప్రజా సమస్యలు ఎవరికి చెప్పాలో తెలియక, గ్రామ అధికారులు పట్టించుకోక, అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ దృష్టికి వాటర్ సమస్యను పరిష్కరించాలని ఆ గ్రామ ప్రజలు కోరారు. నిరంతరం ప్రజా సేవకుడు, ప్రజలు అభిమానించే నాయకుడు, మాల్ గ్రామంలో కులాల కత్తితంగా ఏ ఒక్కరు చనిపోయిన ఆపదలో ఆదుకునే బట్టు శ్రీనివాస్, తన సొంత నిధులతో వాటర్ లీక్ సమస్యను మరమ్మతులు చేపట్టాలని 5 వేలు ఆర్థిక సాయం అందించారు. గ్రాములు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో నిమ్మరాజు, అంజయ్య, అయితగోని సత్యనారాయణ, చౌదర్పల్లి శేఖర్, చౌదర్పల్లి నరసింహ, చౌదర్పల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# టాస్కోర్స్ తనిఖీలో పట్టుబడ్డ కేటుగాళ్లు

**చండూర్ జనవరి 10 (శాసనసభ న్యూస్):**
నల్గొండ జిల్లా మిర్యాలగూడ పరిధిలో టాస్క్ ఫోర్స్ తనిఖీలు పెద్దమొత్తంలో మత్తు పదార్థాల స్వాధీనం. కేటుగాళ్ళను అదుపులోకి తీసుకున్న టాస్క్ ఫోర్స్ మత్తుపదార్థాలు కళ్ళు లో కలిపే పదార్థాలుగా గుర్తించినట్టుగా సమాచారం. కేటుగాళ్ళను రహస్య ప్రదేశంలో విచారణ దీనివెనుక ఎవరెవరు ఉన్నారు అసలు సూత్ర దారుల వేటలో నిఘా నేత్రాలు. ఏది ఏమైనా పోలీసులు చెప్పే వరకు నిందితులు ఎవరు, ఎంత మొత్తంలో డ్రగ్స్ పట్టుబడ్డాయి అనేది తెలవలసివున్నది.

# శ్రీమద్ భగవద్గీత ఉచితంగా పంపిణీ కార్యక్రమం



**చండూర్ జనవరి 10 (శాసనసభ న్యూస్):**
ముక్కోటి(వైకుంఠ)ఏకాదశి సందర్భంగా విశ్వహిందూ పరిషత్ చండూరు ప్రఖండ వారి ఆధ్వర్యంలో ఇంటింటికి శ్రీమద్ భగవద్గీత కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజు పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద తేలుకుంట్ల శత్రయ్య, దాచేపల్లి సంపత్, కోమటి వీరేశం, సంగు జానయ్య, కొంపల్లి అచ్చయ్య గౌడ్, రుద్ర నాగరాజు దాతల ఆర్థిక సహకారంతో ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ కందాల శ్రీనివాసాచార్యులు, జిల్లా ప్రఖండ కార్యదర్శి కోటగిరి సంతోష్, జిల్లా సంఘటన మంత్రి మేరుగు వంశీ, సామ రఘుమా రెడ్డి, ఏనుగు వెంకట్ రెడ్డి, కోడి శ్రీనివాసులు, నటువ కృష్ణారావు, తాడిశెట్టి యాదయ్య , బుర్రి లింగారెడ్డి, గంజి బిక్షం, భూతరాజు శివ, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు



**చండూర్ జనవరి 10 (శాసనసభ న్యూస్):**
ముక్కోటి వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ భూదేవి నీలాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు ఉత్తర ద్వారం గుండా దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కోమటి వీరేశం, మాజీ సర్పంచ్ కోడిగిరి బాబు, తాడిశెట్టి గంగాధర్, ఆలయ పూజారులు గుర్రం సత్యనారాయణ, చెరిపెల్లి వెంకటేశం, తిరందాసు ఆంజనేయులు, గంజి గంగాధర్, రాపోలు వెంకటేశం, గంజి బిక్షం, గంజి వెంకటేశం, తదితరులు భక్తులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

# ఉజ్జిని దౌపతమ్మ మృతి బాధాకరం


-బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్.



చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 10
చింతపల్లి మండలం గడియగౌరారం గ్రామానికి చెందిన ఉజ్జిని దౌపతమ్మ మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శుక్రవారం గడియగౌరారం గ్రామంలో దౌపతమ్మ మృత దేహానికి పూల మాల వేసి నివాళు లర్పించారు.అనంతరం దౌపతమ్మ కుటుంబ సభ్యులకు మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దౌపతమ్మ ఆత్మకు శాంతి చేకూర్చాలని అన్నారు.దౌపతమ్మ కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉజ్జినిసాగర్ రావు, ఉజ్జిని రఘురాం రావు,రమావత్ తులిసిరామ్,తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ఎసీగా ముసిని కృష్ణమ్మ నియామకం

-జిల్లా విద్యాధికారి ఉత్తర్వులు జారీ



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి10**
చింతపల్లి మండలం వెంకటేశ్వర నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముసిని కృష్ణమ్మను ఎఫ్ఎసిగా నియమిస్తూ డిఈవో శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహిస్తున్న హెడ్మాస్టర్ అడపాల వాణి గత సంవత్సరం ఫిబ్రవరి నుండి ఎస్సిఈ ఆర్టిలో ఆన్ డ్యూటీలో వెళ్లగా అప్పటినుండి కేవలం పాఠశాల బాధ్యతలు మాత్రమే నిర్వహించిన కృష్ణమ్మ ఇకపై పూర్తి స్థాయి అదనపు బాధ్యతలు నిర్వహించనున్నారు. ఎఫ్ఎసీ కోసం గత సంవత్సరం ఎప్రిల్ లోనే తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ ఎస్ ఎస్ సి ఈఆరిటి డైరెక్టర్కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలంగాణ ప్రాంతీయ ఉపాధ్యాయ సంఘం చింతపల్లి మండలశాఖ అధ్యక్షులు సొనగంటి వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి శివకోటి కిరణ్కుమార్ తెలిపారు. టిపియుఎస్ కృషి ఫలించిందని హర్షం వ్యక్తం ‰%చేస్తూ నూతన హెడ్మాస్టర్గా నియమితులైన కృష్ణమ్మను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు

# దొంతం సంజీవరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన గుత్తా సుఖేందర్ రెడ్డి



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 10**
చింతపల్లి మండలం వింజమూర్ గ్రామంలో మాల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి వారి కుటుంబ సభ్యులను తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి శుక్రవారం నాడు పరామర్శించారు. దొంతం సంజీవరెడ్డి మాతృమూర్తి దొంతం బుచ్చమ్మ కొద్దిరోజుల క్రితం స్వర్గస్థులైనారు. ఈ విషయం తెలుసుకున్న గుత్తా సుఖేందర్ రెడ్డి దొంతం సంజీవరెడ్డి నివాసానికి వెళ్లి బుచ్చమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మాస భాస్కర్, అంగిరేకుల నాగభూషణం, ఈరటి మల్లేష్, నర్సిరెడ్డి, వింజమూరు కృష్ణ మాదిగ, శిరసనగండ్ల యాదయ్య, దండేడ్కర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నిర్వహించిన వైకుంఠ ఏకాదశి పండుగ పూజలు



**చండూర్ జనవరి 10 (శాసనసభ న్యూస్):**
వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శు క్రవారం తెల్లవారుజాము నుంచి పలు దేవాలయాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఆలయాలను తెరిచి ప్రత్యేక పూజలు నిర్వహించిన, అనంతరం భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. శుక్రవారం రోజు విష్ణుమూర్తి స్వామిని దర్శించుకుంటే వైకుంఠం ప్రాప్తిస్తుందని భక్తుల నమ్మకం. దీంతో శుక్రవారం భక్తులు అధిక సంఖ్యలో దేవాలయాలకు తరలివచ్చారు. చండూరు మున్సిపాలిటీ పరిధి 3వ అవార్డు (లకినేనిగూడెం) లో గల శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో స్వామివారికి అర్చకులు ఉన్న వేణు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు దంపతులు కళ్లెం సుజాత-సురేందర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు కారింగు రాజు, కళ్లెం సైదులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి టాలెంట్ పాఠశాల లో ఘనంగా సంక్రాంతి పండుగ సంబరాలు



**చండూర్ జనవరి 10 శాసనసభ న్యూస్):**
కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ఘనంగా సంక్రాంతి పండుగ నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ కె మహబూబ్ అలీ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల్లోనూ ఈ పండుగను మకర సంక్రాంతి, పొంగల్ పేరిట జరుపుకుంటారు. సరదాల సంక్రాంతి వస్తుందంటే చాలు రంగు రంగుల ముగ్గులు, వాటి మధ్యలో గొబ్బిళ్లు, కోడి పందేలు, పిండి వంటలతో ప్రతి ఒక్కరి ఇల్లు పండుగ వాతావరణంతో వెలిగిపోతోంది. ఈ సమయంలో రైతులకు పంట కూడా చేతికందుతుందని, పల్లెటూళ్లన్నీ కళకళలాడుతాయి అన్నారు. హారిదాసు కీర్తనలు, గాలి పటాలు, బసవన్న చిందులు, భోగి మంటలతో సంక్రాంతి పండుగ ప్రారంభమవుతుందని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి స్వప్న, అకౌంటెంట్ సరిత, వైస్ ప్రిన్సిపాల్ మిల్కీ రాజు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

